# అభివృద్ధి పథంలో పెనుగొండ..

**చిరునామాగా రహదారుల అభివృద్ధి : మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, జూన్ 07 అక్షర టైమ్స్ :** పెనుకొండ నియోజకవర్గం ప్రగతి పథంలో నిలిపి అభివృద్ధికి చిరునామాగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నా మన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి నుంచి తుంగోడు క్రాస్ వరకు రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మంత్రి సవిత ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక పురోగతికి రహదారుల అభివృద్ధి కీలకమని అన్నారు. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సులభంగా రాకపోకలు సాగించేలా మెరుగైన రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పటికీ, వాటిని గుర్తించకుండా విమర్శలు చేయడం ప్రతిపక్ష నాయకుల వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ విమర్శల కంటే అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యవర్గ సభ్యులు నీరుగంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, చల్లపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- సమాజానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి
- గౌడ/ఈడిగ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో అతిథుల పిలుపు







**అనంతపురం, జూన్ 07 అక్షర టైమ్స్ :** విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తద్వారా తమను కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ముఖ్యఅతిథులు పిలుపునిచ్చారు. నగరంలోని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మండపంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈడిగ, గౌడ ప్రతిభా పురస్కార అవార్డు ప్రదానోత్సవ' కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ సొసైటీ గౌరవ సలహాదారు బుర్రా ఆదినారాయణ గౌడ్, అధ్యక్షుడు జగలేటి నాగేశ్వరరావు గౌడ్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర కుమార్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగ సంఘం గోపాల్ గౌడ్, ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ గౌడ్, దివాకర్ గౌడ్, స్వరూప్ బాబు గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, మార్కండేయ గౌడ్, శంకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఓబన్న గౌడ్, బలరాముడుగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శివయ్య గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో 16వ ప్రతిభ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన 62 మంది ఈడిగ గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ముఖ్యఅతిథులు అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, ఈడిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విశ్వనాథగౌడ్ లు మాట్లాడుతూ.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన తల్లిదండ్రులను, మనల్ని ప్రోత్సహించిన వారిని ఎన్నటికీ మరవకూడదని హితవు పలికారు. అవార్డులు అందుకున్న విద్యార్థులు రేపటి సమాజానికి దిక్సూచి కావాలని, విద్య ఒక్కటే మన జీవితాలను, మన సమాజాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. గౌడ, ఈడిగ కులాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రోత్సాహానికి ఇటువంటి పురస్కారాల ప్రదానోత్సవాలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ వేదికపై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు మనోహర్ గౌడ్, విజయ్ గౌడ్, శివానంద గౌడ్, ఆదినారాయణ గౌడ్, మహేష్ గౌడ్, లాలెప్ప గౌడ్, మోహన్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# చైనా బ్యాచ్ ఫీజులుం




- అడ్మిషన్ నుంచి అన్నీ దందానే..
- విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తున్న వైనం
- నర్సరీ, ఎల్‌కేజీలకే రూ.వేలల్లో వడ్డింపు
- పుస్తకాలు, యనిఫాం, షూస్ అదనపు బాదుడు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- మామళ్లతో సరిపెడుతున్నారన్న బహిరంగ విమర్శలు
- విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే.. తూతూమంత్రంగా చర్యలు

**అనంతపురం, జూన్ 07 అక్షర టైమ్స్ :**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ మొదలైంది. విద్యార్థుల తల్లిదం డ్రులను జలగల్లా పట్టిపీడిస్తూ, కంటి మీద కును కు లేకుండా చేస్తున్నాయి కార్పొరేట్ "చైనా" బ్యాచ్ పాఠశాలలు. కనీస నియమ నిబంధనలు పాటించ కుండా, అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి.

### నర్సరీ క్లాసుకే ఐదంకెల ఫీజు..!

గతంలో హైస్కూల్ చదువులకే వేలల్లో ఫీజులు ఉండేవి. కానీ, ప్రస్తుత కార్పొరేట్ విద్యాసంస్థల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలకే రూ.10 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. కేవలం ట్యూషన్ ఫీజుతోనే ఈ భారం ఆగడం లేదు. స్కూల్ వాళ్లే సరఫరా చేసే పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు, బెల్టులు, షూస్, చివరకు టైలతో కలిపి అదనంగా మరో రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు గుంజుతున్నారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు వీటిని పాఠశాలల్లోనే విక్రయిస్తూ బలవంతంగా తల్లిదండ్రులపై రుద్దుతున్నారు.

### మామూళ్ల మత్తులో విద్యాశాఖ ?

ఈ విచ్చలవిడి దోపిడీని అరికట్టాల్సి న విద్యాశాఖ అధికారులు కళ్ళుండి కూడా గుడ్డివారిలా వ్యవహరిస్తున్నారనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఏటా ఫీజుల నియంత్రణ కమిటీలు, నిబంధనలు అని కాగితాలకే పరిమితం చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ యాజమాన్యాలు ఇచ్చే **"మామూళ్ల"** మత్తులో అధికారులు జోగుతున్నారని, అందుకే ఈ అక్రమ వసూళ్లను చూసీచూడనట్లు వదిలేస్తున్నారని విద్యార్థి సంఘాలు నేరుగానే ఆరోపిస్తున్నాయి.


### తల్లిదండ్రుల ఆవేదన :

"పిల్లలకు మంచి చదువు చెప్పించాలనే ఆశతో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తే, అడుగడుగునా డబ్బులే అడుగుతున్నారు. జీతాలన్నీ ఫీజులకే సరిపోతున్నాయి. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఫీజులను నియంత్రించకపోతే సామాన్యుడు పిల్లలను చదివించలేడు." అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తూతూమంత్రంగా చర్యలు :

ఈ దోపిడీపై విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళనలు చేసినప్పుడు లేదా పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే విద్యాశాఖ అధికారులు స్పందిస్తున్నారు. ఏదో ఒక స్కూలుకు నోటీసులు ఇవ్వడం, లేదా తూతూమంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. దీనివల్ల ప్రైవేట్ యాజమాన్యాల్లో ఎలాంటి భయం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యా శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచ్చలవిడి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ఊరట నివ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### తల్లితండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో పీల్చుతున్న విద్యాసంస్థలు



విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూన్ 12వ తేదీ అడ్మిషన్లు చేసుకోవాలన్న నిబంధనను ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం, ఎరా, మెరీడియన్ తదితర పాఠశాలల యాజమాన్యులు ఇప్పటికే అడ్మిషన్లు క్లోజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా రూ.లక్షలు వసూలు చేస్తున్నారు. 1వ తరగతికి రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. కేవలం ఫీజుల దోపిడినే కాకుండా పుస్తకాల పేర్లతో 1 నుంచి 10వ తరగతికి 15 వేల నుంచి 25 వేల వరకు వసూలు చేస్తున్నారు. పుస్తకాల పేర్లతో దోపిడీ కాకుం డా యూనిఫాం పేరుతో దోపిడీ, ప్రతిదానికి డబ్బే డబ్బు అన్న పద్ధతుల్లో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు. డీఈఓ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఏమాత్రం ఈ విద్యాసంస్థలు లెక్క చేయలేదు.

**- ఏఐఎస్ఎఫ్ కుల్లాయిస్వామి**

### అనుమతి ఒకటి.. నడిపేది నాలుగైదు



నగరంలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒక సెక్షన్‌కు అనుమతి తీసుకొని నాలుగు ఐదు సెక్షన్లు నడు పుతున్నారు. ఏ స్కూలుకు కానీ కనీసం ప్లే గ్రౌండ్ కూడా లేదు. అదేవిధంగా సీబీఎస్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. సరైన ఫ్యాకల్టీ కూడా లేరు. స్కూలు పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు వేల రూపాయలకు అమ్ముతున్నారు. టై, బెల్టు కూడా అమ్ముతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీ నడుస్తుంది. వెంటనే వీటిని అరికట్టాలి.

**- బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్**

### ఫీజుల దోపిడీ అరికట్టాలి



కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అలాగే పుస్తకాల పేర్లతో 15 వేల నుంచి 25 వేల వరకు వసూలు చేస్తున్నారు. యూనిఫాం పేరుతో దోపిడీ జరుగుతోంది. వీటిని విద్యాశాఖ అధికారులు నియంత్రించాల్సి ఉంది. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతాం.

**- ఓతూరు పరమేష్, ఎస్ఎఫ్ఐ.**

# సమాజంలో నాల్గవ స్తంభం పాత్రికేయులే


- సమాజంలో నా తండ్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డికి రాజకీయపరంగా కంటే గురువుగా ప్రత్యేక స్థానం
- ఒక గురువు కొడుకుగా ఎంతో గర్వపడుతున్నా..
- పాత్రికేయులకు ఎల్లప్పుడూ పల్లె కుటుంబం రుణపడి ఉంటాం..
- పుస్తకమే మనకు మంచి నేస్తం కావాలి
- బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి
- పల్లె ఉమా ట్రస్ట్ సహకారంతో 350 మంది పాత్రికేయుల పిల్లలకు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత విద్యా సామగ్రి పంపిణీ
- ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు




**అనంతపురం, జూన్ 07 అక్షర టైమ్స్ :**

సమాజానికి మంచి విజ్ఞానాన్ని అందించగలిగే శక్తి కేవలం గురువులకు, పాత్రికేయులకు మాత్రమే ఉందని బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె ఉమా ట్రస్ట్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడారు. సమాజంలో తన తండ్రి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి రాజకీయ నాయకుడిగా, మాజీ మంత్రిగా కంటే గురువుగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందుకే ఒక గురువు కుమారుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎక్కువగా పని ఒత్తిడిలో తల్లిదండ్రులు పడి స్వంతకుటుంబ సభ్యులతో ఎక్కువ సేపు గడపలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటిలో ఇప్పుడు ఉన్న పిల్లలు మొబైల్ ఫోన్లకు అధికంగా అలవాటు పడటం వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి పరిస్థితుల్లో పిల్లలకు పుస్తకాలను మంచి మిత్రులుగా అందించాలని కోరారు. ఈ పోటీ ప్రపంచంలో పుస్తకాలను బాగా చదివి విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పల్లె కుటుంబానికి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు రావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందని వారి మేలు ఎన్నటికి మర్చిపోలేమని అన్నారు. పాత్రికేయులకు కోసం పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా 350 మంది పాత్రికేయుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం 350 పాత్రికేయ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, ఫెడరేషన్ నాయకులు పలువురు పాత్రికేయులు అనిల్ కుమార్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జగదీశ్, సూర్య, కేశవ్, శ్రీరాములు, రవి, సుధాకర్, ఆనంద్, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అనంతపురం స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నా తండ్రి జ్ఞాపకాలను, అయన ఇచ్చిన

# ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేను

- ధర్మవరపు కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో ఘనంగా జయంతి కార్యక్రమం, సేవా కార్యక్రమాలు
- ఎమ్మెల్యే సునీతను కలిసిన నూతన తహసీల్దార్లు



**అనంతపురం, జూన్ 07 అక్షర టైమ్స్ :**

నా తండ్రి ధర్మవరపు కొండన్న జ్ఞాపకాలను, ఇచ్చిన ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ధర్మవరపు కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొండన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ అంద జేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ వారి సహకారంతో వెంకటాపురం గ్రామానికి చెందిన 40మంది మహిళలకు 6లక్షల రూపాయలు విలువైన కుట్టు మిషన్ల ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రికి సంబంధించిన జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో ఎన్నో సందర్భాల్లో తనకు అండగా నిలిచారని, మరి ముఖ్యంగా పరిటాల రవి మరణం సమయంలో ఆయన ఇచ్చిన ధైర్యం ఎప్పటికీ మరువలేనన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఎప్పటికీ జ్ఞాపకాల రూపంలో మాతోనే ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

### రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపండి



రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని.. నూతన తహసీల్దార్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం తహసిల్దర్‌గా నియమింపబడిన ఉదయ్ భాస్కర్, కనగానపల్లి తహసిల్దార్‌గా నియమింపబడిన మనోజ్ కుమార్ ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వెంకటాపురంలోని నివాసంలో ఆమెను వారు కలిశారు. అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా వస్తున్న సమస్యల విషయంలో వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

# ముదిగుబ్బలో పైపుల లీకేజీతో భారీగా వృథా అవుతున్న తాగునీరు

**- సిపిఐ నాయకుడు చల్లా శ్రీనివాసులు విజ్ఞప్తితో స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు**

**- సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ**



**ముదిగుబ్బ,జూన్07.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండల కేంద్రం లో తాగునీటి పైపుల లీకేజీ కారణంగా వేల లీటర్ల నీరు వృథా అవుతుండటంపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని దొరిగల్లు రోడ్డులో చర్చి ఎదురుగా రహదారి పక్కన ఉన్న గేట్‌వాల్ వద్ద అమర్చిన పైపులు దెబ్బతినడంతో గత రెండు రోజులుగా భారీగా నీరు లీకై రోడ్లపై ప్రవహిస్తున్నట్లు సిపిఐ నాయకుడు చల్లా శ్రీనివాసులు తెలిపారు. సత్యసాయి తాగునీటి పథకంలో భాగంగా దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప పైపులు కాలక్రమేణా పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ లీకేజీ సమస్య తలెత్తిందన్నారు. దీంతో విలువైన తాగునీరు భారీగా వృథా కావడంతో పాటు పట్టణానికి సరఫరా అయ్యే నీటి పరిమాణం కూడా తగ్గిపోతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ముదిగుబ్బ మేజర్ పంచాయతీ పరిధిలో తాగునీటి కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, అడపాదడపా సరఫరా అవుతున్న నీరు కూడా లీకేజీల రూపంలో వృథా కావడం ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోందన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ఈ విషయాన్ని గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) మండల అధికారి ప్రసాద్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినట్లు శ్రీనివాసులు తెలిపారు. గేట్‌వాల్ వద్ద పాడైపోయిన పైపుల స్థానంలో కొత్త పైపులను ఏర్పాటు చేసి లీకేజీని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపడతామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. అలాగే పాతబడిన పైపుల వ్యవస్థను పూర్తిగా పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# తాడిమరి మండలంలో పిన్నదరి పట్టాదార్ పాస్బుక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**- రైతు భూమిపై రైతుకే హక్కు -- గత పాలనలో భూ వ్యవస్థను గందరగోళానికి గురిచేశారు**

**- గత ప్రభుత్వ అవకతవకలకు చెక్..**

**- రైతుల చేతుల్లోకి అసలైన పట్టాదార్ పాస్ పుస్తకాలు**

**- రైతు భూమిపై రైతుకే హక్కు**

**- వ్యక్తుల ఫోటోలు కాదు, రాష్ట్ర రాజముద్రే మా విధానం**

**- కాకి లెక్కలు కాదు.. ఆధారాలతో మాట్లాడుతున్నాం**


**- "మన భూమిపై మన ఫోటో ఉండాలి..**

**- రాజకీయ నాయకులదికాదు**

**- "అధికారంలోకి వచ్చాక ప్రజలకు దూరం కాదు.. ప్రజల మధ్యే ఉంటాం"**

**- నాబార్డ్ నిధులతో తాడిమర్రి మండలంలో భారీ రహదారుల అభివృద్ధి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**





**తాడిమర్రి,జూన్07.అక్షర టైమ్స్:** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామంలో నిర్వహించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... పిన్నదరి గ్రామం తనకు ఎంతో ఆత్మీయత కలిగిన గ్రామమని, గ్రామంలోని పచ్చదనం మరియు ప్రకృతి అందాలు ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. పిన్నదరి గ్రామం మొత్తం 6500.53 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండగా, గ్రామంలో మొత్తం 1496 మంది పట్టాదారులు ఉన్నారని తెలిపారు. రీ సర్వే అనంతరం 2484 ఎల్పీఎంలుగా సర్వే నిర్వహించగా ప్రస్తుతం 1211 పట్టాదార్ పాస్ పుస్తకాలు సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలను అందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే పేరుతో అనేక అవకతవకలు జరిగాయని మంత్రి విమర్శించారు. రైతుల భూముల సరిహద్దుల్లో గందరగోళం సృష్టించారని, కొందరి భూములు ఇతరుల పేర్లకు నమోదు కావడం వంటి సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. రైతుల ఆస్తికి సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలపై యజమానుల ఫోటోలు ఉండాల్సిన చోట అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫోటోలు ముద్రించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజలు అధికారాన్ని సేవ కోసం ఇస్తారు తప్ప వ్యక్తిగత ప్రచారం కోసం కాదు. మన భూమిపై మన ఫోటో ఉండాలి గానీ రాజకీయ నాయకుల ఫోటోలు కాదు అని మంత్రి వ్యాఖ్యానించారు. గత పాలనలో ప్రజల వద్దకు వెళ్లే సమయంలో ఒక రకంగా, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు దూరంగా ఉండే విధానాన్ని అవలంబించారని విమర్శించారు. ప్రజలతో కలిసి ఉండే నాయకత్వమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, మా వద్ద ప్రతి అంశానికి లెక్కలు, వివరాలు ఉన్నాయి. ఎవరికెంత సాయం అందిందో చెక్కు నెంబర్లతో సహా ఆధారాలు ఉన్నాయి అని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి మాట్లాడుతూ తాడిమర్రి మండలంలో నాబార్డ్ నిధులతో అనేక రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

**నాబార్డ్ కింద:**

తాడిమర్రి మండలం పుల్లఓబయ్యపల్లి -- పిన్నదరి -- పీఎన్ పల్లి మీదుగా తాడిమర్రి పుల్లంపల్లి వరకు 8.8 కిలోమీటర్ల బీటీ రోడ్డు పునర్నిర్మాణ పనులు రూ.3 కోట్లతో కొనసాగుతున్నాయి.

ధర్మవరం -- తాడిపత్రి రహదారి నుండి నర్పింపల్లి మీదుగా నిడిగల్లు వరకు 6.1 కిలోమీటర్ల బీటీ రహదారి పనులు రూ.2 కోట్లతో కొనసాగుతున్నాయి.

నిడిగల్లు నుండి శివంపల్లి రీచ్-1,2,3,4 వరకు 3 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణానికి రూ.1.75 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద తాడిమర్రి మండలంలోని 76 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.1.50 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా తాడిమర్రి మండలంలోని పిన్నదరి, శివంపల్లి గ్రామాల్లో ఒక్కో గ్రామానికి రూ.2.60 లక్షల విలువైన ఆర్వో వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరుకున్న నాలుగు పశువైద్య ఆసుపత్రుల భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా వాటికి మంజూరు లభించిందని తెలిపారు.

ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ కింద రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవల కింద రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రైతులు భూముల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయి హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా పట్టాదార్ పాస్ పుస్తకాలను అందిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోతహసీల్దార్ రెడ్డి లక్ష్మి, ఎంపీడీవో వెంకట రంగారావు, సచివాలయం సిబ్బంది, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, జనసేన మండల నాయకులు మోహన్ కుమార్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాగార్జున, కృష్ణం నాయుడు, విశ్వనాథ్, తెలుగుదేశం నాయకులు మల్లప్పగారి రామ్మోహన్ రెడ్డి రాజశేఖర్, సదయ్య, బిజెపి కన్వీనర్ దేవర రామ్మోహన్ కిసాన్ మోర్చా మెంబరు బిల్లే చంద్ర. కాటమయ్య, కార్యకర్తలు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు యువత విస్తృతస్థాయి సమావేశం

**- హాజరైన హిందూపురం పట్టణ రూరల్ తెలుగు యువత కార్యకర్తలు**






**హిందూపురం,జూన్07.అక్షర టైమ్స్:** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగు యువత శక్తిని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ విజయానికి యువతే వెన్నెముక అనే సంకల్పంతో హిందూపురం టౌన్ , రూరల్ తెలుగు యువత కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు .యువత ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావంతో పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేద్దామని యువ నాయకులు పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రాబోయే గ్రామపంచాయతీ, జెడ్పి, మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర ,బాలాజీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మాజీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప , తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారుతి ప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి ,నాగరాజు, మండల కన్వీనర్లు హెచ్ఎం రాము , అభిలాష్, శ్రీనివాసులు , నంబూరు సతీష్ , ఆర్ ఎం ఎస్ షఫీ , సింగిల్ విండో శంకర్, లీగల్ సెల్ శివకుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ యువత అధ్యక్షులు భార్గవ్, రామకృష్ణ , అమీన్,పవన్,ప్రవీణ్, వినయ్, సాయి, నయాజ్ డైమండ్ బాబా, మధు, నితిన్,దినేష్ మరియు హిందూపూర్ అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షుడు యన్ మంజునాథ్ మరియు రెండు మండలాల తెలుగు యువత నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పులివెందుల ఘాట్ రోడ్డులో ఐచర్ వాహనం బోల్తా - ఒకరి మృతి

**- 50 అడుగుల లోయలోకి దూసుకెళ్లిన టమోటా కట్ల లోడు ఐచర్ వాహనం**

**- మరో వ్యక్తి కోసం గాలింపు కొనసాగింపు**





**ముదిగుబ్బ,జూన్07. అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల పరిధిలోని దొరిగల్లు గ్రామ సమీపంలోని పులివెందుల ఘాట్ రోడ్డులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టమోటా కట్టెల లోడుతో పులివెందుల వైపు నుంచి ముదిగుబ్బకు వస్తున్న ఐచర్ వాహనం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో అదుపుతప్పి లోయలో పడిపోయింది. స్థానికుల సమాచారం మేరకు, దొరిగల్లు గ్రామ సమీపంలోని పులివెందుల ఘాట్ రోడ్డులో సెకండ్ క్రాస్ వద్ద వాహనం నియంత్రణ కోల్పోయి సుమారు 50 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. వాహనంలో ఉన్న మరో వ్యక్తి ఆచూకీ ఇంకా లభించలేదని తెలుస్తోంది. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. లోయలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు, మృతుడు మరియు గల్లంతైన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# పిన్న దరి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- రూ.3 లక్షలతో వందకు పైగా ఇళ్లకు తాగునీరు అందించే నీటి బోరు ప్రారంభించిన మంత్రి**

**- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ బాధ్యత**

**- ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలే మా లక్ష్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్**





**తాడిమర్రి,జూన్07.అక్షర టైమ్స్:** ధర్మవరం నియోజకవర్గం, తాడిమర్రి మండలం, పిన్నదరి గ్రామంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.3 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి బోరును రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. పిన్న దరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ నూతన నీటి బోరు ద్వారా గ్రామంలోని దాదాపు వందకు పైగా ఇళ్లకు నీటి కుళాయి కనెక్షన్లు అందించి నిరంతర తాగునీటి సరఫరా అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందిస్తూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.ఈ తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# యోగ తరగతులు లేపాక్షి లో ప్రారంభం

**- పాల్గొన్న మంత్రులు సవిత,సత్య కుమార్ యాదవ్,కలెక్టర్**





**హిందూపురం,జూన్07.అక్షర టైమ్స్:** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగ తరగతులను మంత్రులు సవిత, సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రారంభించారు. బెంగళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నవోదయ పాఠశాల విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలు, కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో యోగాసనాలను వేశారు. యోగాసనాలలో మంత్రులు కలెక్టర్ పాల్గొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రుజువు కావడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగా వల్ల ఉల్లాసవంతమైన జీవితం గడపవచ్చని మానసిక శారీరక ఉపయోగంతో పాటు ఉత్సాహంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల నాయకులు అధికారులు పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహా నీకాకు హాజరైన వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి





**గుంతకల్,జూన్07.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్లు పట్టణంలోని చైత్ర ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మైనారిటీ నాయకులు రఫీ ఆహ్వానం మేరకు వారి చెలెళ్లు వివాహ నికా కు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించిన వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణం నారాయణ కాలేజ్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ





**గుంతకల్,జూన్07.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్ ఆత్మీయ ఆహ్వానం మేరకు భారీ భవన సముదాయంలో ప్రారంభించబోతున్న నారాయణ కాలేజ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ . అనంతరం బండారు ఆనంద్ మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో పేరు ప్రఖ్యాతలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం చిరంజీవి అధ్యక్షుడు పాండు కుమార్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కథల వీధి అంజి, సుంకర నాగరాజు, గాజుల రాఘవేంద్ర, శ్రీ మంజునాథ్, పర్ష, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై అన్యాయాలను సహించం

**బినీట్ పేపర్ లీకేజీకి బాధ్యులు రాజీనామా చేయాలి.. బిబహుజనుల హక్కుల కోసం బీఎస్పీ పోరాటం కొనసాగుతుంది**



**గుత్తి,జూన్07.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆదినారాయణ:** అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని ఎస్సీ, ఎస్టీ భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ గుంటకల్ నియోజకవర్గ అధ్యక్షులు విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు బండల రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాకు చెందిన దళిత విలేకరి లక్ష్మీనారాయణకు జరిగిన అన్యాయంపై బహుజన సమాజ్ పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష ఫలితంగా న్యాయం జరగడం పట్ల జిల్లా ప్రజలు, దళిత సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. అన్యాయానికి గురైన ప్రతి దళితుడు, బహుజనుడికి అండగా నిలవడం బహుజన సమాజ్ పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో దళిత సంఘాలైతేనేమి, మీడియా ప్రతినిధులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అందరూ కూడా నిరాహార దీక్షకు సహాయ సహకారాలు అందించినందుకు కూడా బహుజన్ సమాజ్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీ ఆరోపణలు రావడం, అనంతరం పరీక్షలను రద్దు చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి, ధర్మేంద్ర ప్రధాన్ , సంబంధిత ఉన్నతాధికారులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు, బహుజన వర్గాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇటీవల కొందరు రాజకీయ నాయకులు దళితుల ఓట్లు అవసరం లేదని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తిని అవమానపరిచేవని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, అవమానాలపై సమాజంలోని ప్రముఖులు స్పందించాలని కోరారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ దళితుల సమస్యలపై తన గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు.దళితులు, బహుజనులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అక్రమాలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తూనే ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు

# ఘనంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సామాజిక జాతీయ అవార్డు గ్రహీత బద్దె నాయక్ పుట్టినరోజు వేడుకలు

**టీడీపీ నాయకులు న్యాయవాది రాయపాటి గోపి**





**కళ్యాణదుర్గం,జూన్07.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం నివాసి ఐన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టీచర్ బద్దె నాయక్ పుట్టినరోజు వేడుకలు ఈరోజు అత్యంత వైభవంగా జరిగాయి. టీడీపీ నాయకులు రాయపాటి గోపి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, స్నేహితుల మధ్య బద్దె నాయక్ కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు,తన చారిటీ ద్వారా ఎంతోమంది పేదలకు, నిరుపేదలకు నిరంతరం సేవలందిస్తూ, అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న బద్దె నాయక్ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మరియు ప్రముఖులు, ఈ వేడుకల్లో బద్దె నాయక్ శుభాకాంక్షలు తెలపడానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు: ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు రాయపాటి గోపి అబ్దుల్ రహీం మాజీ మున్సిపల్ చైర్మన్ ధను నాయక్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్,జిల్లా కురుమ సంఘం జిల్లా నాయకులు దొనస్వామి గొర్ల పవన్ యాదవ్ లోకేష్ ప్రకాష్ అనిల్ యాదవ్ ఫ్లెక్సీ వెంకీ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ ఘన సన్మానం స్థానిక దొడగట్ట రోడ్డు నందు గల శిలోన్ ఇండియా జనరల్ మెషిన్ చర్చి నందు ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఉత్తమ సేవా రంగము నుంచి తెలంగాణ ప్రభుత్వం నుండి గవర్నర్ చేతుల మీదుగా హెల్త్ కేర్ అవార్డు గ్రహీత ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ దుశ్శాలువతో కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి ప్రార్థనలతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ బి ఎమ్ అర్థర్ బాబు ట్రెజరర్ జోసెఫ్ కిషోర్ సీ అండ్ ఐ జి మిషన్ చర్చ్ చైర్మన్ రెవరెండ్ డి ఐజయ్య ప్రెసిడెంట్ రాజశేఖర్ చౌదరి సంఘ కాపరి డియన్ పాల్ న్యాయవాది రఘు వినోద్ చైతన్య కుమార్ అహరోన్ చంద్రశేఖర్ సతీష్ కమల్ షైనీ సుష్మా సలోమి పూజిత సోను క్రిస్టఫర్ జాన్ చార్లెస్ బాబు తిమోతి భాస్కర్ సాకే జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## నారాయణ జూనియర్ కాలేజ్ ను ప్రారంభించిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్,జూన్07.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్లు పట్టణ మాజీ అధ్యక్షుడు బండారు ఆనంద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణం నందు ఆయన నూతన నారాయణ జూనియర్ కళాశాలను ప్రారంభించి బండారు ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణ జూనియర్ కళాశాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మీ మీ లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని తెలిపారు,అలాగే బండారు ఆనంద్ తో మాట్లాడుతూ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ఈ సందర్భంగా మంచి సిబ్బందిని పెట్టి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని బండారు ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐసిఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**- ఐసిఎఫ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ విజయ్ కిషోర్**





**కళ్యాణదుర్గం,జూన్07.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లారాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో ఈరోజు వెంకటాపురం గ్రామంలో కళ్యాణదుర్గం చెందిన ఐసీఎఫ్ స్వచంధ సంస్థ వారి సహకారంతోసుమారు యాభై మంది ఒంటరి మహిళలకు ఐ.సి.ఎఫ్ సంస్థ వారి సొంత నిధులతో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఐ.సి.ఎఫ్ ఒంటరి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రశంసించారు. ఐ.సి.ఎఫ్ చైర్మన్ విజయ్ కిషోర్ మాట్లాడుతూ తాము ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు పదహేను వేల మంది మహిళలకు యాభై శాతం సబ్సిడీ ధరలో కుట్టు మెషీన్లు అందించి వారి కాళ్ళ పై వారు నిలబడే విధంగా ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చామన్నారు. మహిళా సాధికారతే తమ లక్ష్యమని మహిళ ఎదిగితే సమాజం ఎదుగుతుందని కుటుంబంలో భర్తతో పాటు భార్య కూడా సంపాదిస్తేనే ఆ కుటుంబం మరియు పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఇప్పుడు ఒంటరి మహిళలకు ఉచితంగా యాభై మందికి పరిటాల సునితమ్మ సొంత గ్రామం వెంకటాపురంలో ఉచితంగా కుట్టు మెషీన్లు పంపిణీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునితమ్మ మరియు పరిటాల సునితమ్మ సోదరుడు బాలాజీ మరియు ఐసిఎఫ్ సంస్థ చైర్మన్ విజయ కిషోర్ ఐ.సి.ఎఫ్ సిబ్బంది జిల్లా ప్రతినిధి సరస్వతి,రాజ్ కుమార్,యాకూబ్, భవాని హేమలత, మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## 30 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల కలయిక



**పామిడి,జూన్07.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన వామడి పట్టణంలోని టిసి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 30 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సాయంత్రం వరకు సందడి చేశారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను పూర్తి చేసుకున్నారు. ప్రస్తుత వృత్తులు ఉద్యోగాల గురించి,కుటుంబ సభ్యుల గూర్చి ఒకరికొకరు వివరించుకోవడం జరిగింది. వారికి విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు నలుగురికి ఘనంగా సన్మానం చేశారు. అలాగే ఉన్నత పదవుల్లో ఉన్న తోటి మిత్రులను శాలువా,షీల్డ్ లతో ఘనంగా సత్కరించుకున్నారు. తదుపరి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు.

## క్రైం అగనెస్ట్ ఉమెన్ ను నియంత్రిచడమే ?పోలీసుల ధ్యేయంఅవగాహన సదస్సులో గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్





**గుంతకల్,జూన్07.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీస్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని గంగానగర్ లో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణే ధ్యేయంగా ఉండాలని తెలియజేసిన గుంతకల్లు డీఎస్పీ ఎ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా డీఎస్పీ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ..మహిళల రక్షణ, భద్రత కోసం చట్టంలో ఉన్న పలు రక్షణ నిబంధనలను, వివిధ చట్టాలలోని ముఖ్యమైన నిబంధనలను మహిళలకు వివరించారు. ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం 'డైల్ 112' సర్వీస్, 'శక్తి యాప్' , మరియు 'స్త్రీ శక్తి పోర్టల్' సేవలను ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. అదేవిధంగా సమాజంలో మత్తుపదార్థాలు (డ్రగ్స్) మరియు ఇతర దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుగ్మతలు, రోడ్డు ప్రమాదాలు, మరియు నేరాలకు పాల్పడితే ఎదుర్కోవాల్సిన చట్టపరమైన తీవ్ర పరిణామాల గురించి ప్రజలకు స్పష్టంగా వివరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, నేరాలు లేని సురక్షిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్ తో పాటు, గుంతకల్లు వన్ టౌన్ సీఐ మనోహర్, కసాపురం ఎస్ఐ వెంకటస్వామి, గుంతకల్లు తహశీల్దార్, స్థానిక మాజీ కౌన్సిలర్లు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## స్పందన హాస్పిటల్ యాజమాన్యం సహకారం తో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం





**ధర్మవరం,జూన్07.అక్షర టైమ్స్:** స్పందన హాస్పిటల్లో డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా ఆధ్వర్యంలో 10 మంది ఎస్సీలు, ఎస్టీల విద్యార్థులకు పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు హాస్పిటల్ రంగం లోను పేద ప్రజలకు సహాయం చేయడం లో డాక్టర్ బషీర్ డాక్టర్ సోనియా గారు ఎప్పుడు ముందు ఉంటారు అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ చేతుల మీదుగా బోహుమతి లను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహచటం పట్ల తనకు ఆనందం కలిగింది అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక మేధావులు,పిల్లల తల్లిదండ్రులు మరియు డాక్టర్ల ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 100% సాధించిన పాఠశాల ప్రధాన ఆచార్యులకు విశాఖలో ఘణసన్మానం





**పామిడి,జూన్07.అక్షర టైమ్స్:** విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీసరస్వతీవిద్యామందిరం ఉన్నత పాఠశాలలో 2025- 26 అకాడమీలో 10వ తరగతి నందు 100% ఉత్తీర్ణత సాధించిన ప్రధానాచార్యులకు విశ్వ భారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు గొల్లపల్లి నాగేశ్వరరావు, సంఘటనా కార్యదర్శిలు లింగం సుధాకరరెడ్డి,లక్ష్మణరావుల చేతుల మీదుగా 7వ తేదీన పామిడి సరస్వతీ విద్యా మందిరం ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు సి ఆర్ శ్రీనివాసన్ కు ఘన సన్మానం చేసి ప్రశంసా పత్రం తోపాటు మెమెంటో (షీల్డ్)ను అందజేశారు.రాయలసీమ జిల్లాలో గల విద్యా మందిరాలలో 100% ఉత్తీర్ణత సాధించిన ఘనత పామిడి సరస్వతీ విద్యా మందిరం ఉన్నత పాఠశాల మాత్రమే కావడం గమనార్హం, 540 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలోని ప్రబంధకారిణిలు ద్వారా షీల్డ్ అందజేస్తారని తెలిపారు.

## కదిరిలో సమ్మర్ క్యాంపు క్రికెట్ టోర్నీ ఘన ప్రారంభం

**- యువ క్రీడాకారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రోత్సాహం**

**- అర్ధసెంచరీలతో మెరిసిన సాయి,తరుణ్**





**కదిరి,జూన్07.అక్షర టైమ్స్:** యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో కదిరి మండల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రికెట్ శిబిరం ముగింపు సందర్భంగా సమ్మర్ క్యాంపు క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులతో పాటు రెగ్యులర్ ఆటగాళ్లు పాల్గొనగా, ప్రారంభ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి.టెన్నిస్ బాల్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో కదిరి టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 144 పరుగులు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన విలేజ్ వారియర్స్ జట్టు శివాజీ, హాది అద్భుత బౌలింగ్ ధాటికి తట్టుకోలేక 97 పరుగులకే ఆలౌటైంది. ఇద్దరూ చెరో మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.లెదర్ బాల్ విభాగంలో కోచింగ్ క్యాంపు జట్టు బ్యాటర్లు చెలరేగి ఆడారు. ఓపెనర్లు సాయి, తరుణ్ చెరో అర్ధ సెంచరీతో ఆకట్టుకోగా, చివర్లో తాకిబ్ వేగవంతమైన 33 పరుగులతో మెరిశాడు. దీంతో జట్టు 20 ఓవర్లలో 187 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కేజీఎఫ్ జట్టు 126 పరుగులకే పరిమితమైంది. బ్యాటింగ్‌లో రాణించిన సాయి బౌలింగ్‌లోనూ సత్తా చాటి మూడు వికెట్లు సాధించి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచాడు.ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కదిరి మండల క్రికెట్ సంఘం కార్యదర్శి ఎల్లప్ప, సభ్యులు ముబారక్‌తో పాటు పీడబ్ల్యూసీ సభ్యులు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ యువ క్రీడాకారుల ఆటతీరును వీక్షించి అభినందించారు.యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ సైకిల్ దినోత్సవం




**ధర్మవరం,జూన్07.అక్షర టైమ్స్:** ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఆదివారం ప్రపంచ సైకిల్ దినోత్సవశీ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, శ్రీ సత్య సాయి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆద్వర్యములో ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ నగర్ సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ముఖ్య అతిధిగా సీనియర్ హాకి కోచ్ యస్. హస్సైన్" ఆకుపచ్చ జండా ఊపి సైకిల్ రాలిని ప్రారంబించారు. అనంతరం సైకిల్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు.ఈ కార్యక్రమములో ఫెన్సింగ్ కోచ్ ప్రతాప్, జూడో కోచ్ రెడ్డెప్ప రెడ్డి, కరాటే కోచ్ ఇన్నాయతుల్లా, జూనియర్ అసిస్టెంట్ కుమార్, క్రీడా కారులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త లక్ష్మణ్ నాయక్ మృతి నివాళులర్పించిన జిల్లా నాయకులు





**పామిడి,జూన్07.అక్షర టైమ్స్:** పామిడి మండలం లోని రామగిరి తండాకి చెందిన వైయస్సార్ పార్టీ కార్యకర్త, లక్ష్మణ్ నాయక్ శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో,మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వెంటనే గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అల్లుడు మంజునాథరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి పామిడి చెన్నకేశవరెడ్డి, మృతుని స్వగృహములకు వెళ్లి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మీ కుటుంబానికి అండగా మేమున్నామని ధైర్యం చేకూర్చారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్, రామకృష్ణ నాయక్,పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, కత్రినమల సర్పంచ్ చంద్రశేఖరరెడ్డి,మాజీ కౌన్సిలర్, బోయసుధాకర్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి, మురళినాయక్, ఖాదర్ పేట,మనోహరరెడ్డి,పుల్లారెడ్డి,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీసాల రామచంద్ర, పామిడి మండల బీసీ సెల్ అధ్యక్షుడు, చీమలనాగేశ్వర్, పుంజానాగేష్, కొత్తపల్లి రమేష్, సాయి, ఉదయ్, వెంకటేషప్ప, వెంకటేష్, సైదులు, బాబావళి, రామగిరితండా,పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై నివాళులర్పించారు.

## పామిడిలో చికెన్ మటన్ మార్కెట్లను తనఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ షక్లీమాబేగం






**పామిడి,జూన్07.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని చికెన్ మటన్ మార్కెట్లలో ఆదివారం ఆహార భద్రతాధికారి (ఫుడ్ ఇన్స్పెక్టర్) షక్లీమ్ బేగం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి షాపుకి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. షాపు యజమానుల అనుమతి పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశారు. బీసీసీ రోడ్డుకు ప్రక్కన పొట్టేళ్లను కోస్తూ ఉండగా పరిశీలించారు. కోస్తున్న ప్రతి జీవానికి ఆరోగ్యకరమైనదని పశు వైద్యాధికారి సర్టిఫికెట్ ఉన్నదా? మాంసపు దట్టంపై కవర్ కప్పాలి, లేదా అద్దాల ఫ్రేమ్ లలో ఉంచాలని హెచ్చరించారు. కటిక మార్కెట్ లో గల చికెన్ మటన్ షాపులలో శుభ్రత పరిశుభ్రత లేని షాపులకు నోటీసులు జారీ చేశారు. అలాగే సంవత్సరానికి ఒక్కసారి రిజిస్ట్రేషన్ పత్రాలను రెన్యువల్ చేయించాలన్నారు. నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలను తీసుకుంటామన్నారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, షాపులో,పరిసర ప్రాంతం పరిశుభ్రతగా లేకుంటే మాంసాహారంపై ఈగలు, దోమలు,కీటకాలు వాలుతాయని అందువల్ల ప్రజల ఆరోగ్యాలు నాశనమైయి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇలా చేస్తే మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు!
















ఈ రోజుల్లో బ్యాంకింగ్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. సైబర్ మోసాల కారణంగా బ్యాంకు అకౌంట్‌లను మోసగాళ్లు హ్యాక్ చేసేస్తున్నారు. అందుకే బ్యాంక్ అకౌంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ట్రిక్స్ పాటించడం వల్ల అకౌంట్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటో తెలుసుకుందాం.. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. %బ్యూ% తో ఖాతాను సురక్షితంగా ఉంచండి. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. తో ఖాతాను సురక్షితంగా ఉంచండి.

క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి. క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి.

నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్,ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి. నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్, ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి.

మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి. మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హొటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హొటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు.

# రూ.810 ప్లాన్‌కు ముందు స్టార్‌లింక్ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం అయింది. ఎలోన్ మస్క్ కంపెనీ ప్రభుత్వం నుండి అవసరమైన లైసెన్స్‌ను పొందింది. జియో, భారతీ ఎయిర్‌టెల్ మద్దతు ఇచ్చిన వన్‌వెబ్ ఇప్పటికే ఈ లైసెన్స్‌ను పొందింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ కేటాయింపు తర్వాత, దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. మీరు కూడా మీ ఇంట్లో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గురించి ఆలోచిస్తున్నట్లయితే స్టార్‌లింక్ కిట్‌లో ఏమి వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ టెక్నాలజీ ఏంటి? ఏ ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాత్రమే మీ ఇంటికి సిగ్నల్స్ వస్తాయి? కంపెనీ నెలకు రూ. 810 ప్లాన్ తీసుకువస్తుందని చెబుతున్నారు. కానీ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

**స్టార్‌లింక్ కిట్**

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. ఇది %ఖున% గొడుగు లాగానే ఉంటుంది. ఈ గొడుగుపై అంతరిక్షం నుండి సిగ్నల్స్ ఉన్నాయి. ఇవి కిట్‌తో వచ్చే వై-ఫై రౌటర్‌కు చేరుకుంటాయి. ఆ రౌటర్ ద్వారా మీ ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లో వై-ఫై ఇంటర్నెట్ నడుస్తుంది.

**810 రూపాయల రీఛార్జ్ అంటే ఏమిటి?**




స్టార్‌లింక్ నెలవారీ ప్లాన్ ఎంత నుండి ప్రారంభమవుతుందో ఇంకా అధికారికంగా చెప్పలేదు. స్టార్‌లింక్ భారతదేశంలో తన సేవలను నెలకు రూ. 810 నుండి ప్రారంభించవచ్చని నివేదిక తెలిపింది. అయితే ఇన్‌స్టాలేషన్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇది సామాన్యుడికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇందులో కిట్ ధర కూడా ఉంటుంది.

**స్టార్‌లింక్ కిట్ ధర ఎంత?**

వివిధ వెబ్‌సైట్‌లలో స్టార్‌లింక్ కిట్ ధరను తనిఖీ చేస్తేలో అందుబాటులో ఉన్న కిట్ ధరను, కెన్యాలో అందుబాటులో ఉన్న స్టార్‌లింక్ కిట్ ధరను పరిశీలిస్తే భారతీయ రూపాయలలో ఈ ధర దాదాపు 30 నుండి 36 వేల రూపాయలు. అంటే స్టార్‌లింక్ కనెక్షన్ పొందడానికి ముందు, మీరు కిట్ పొందడానికి దాదాపు 30 వేల రూపాయల బడ్జెట్‌ను కలిగి ఉండాలి. కంపెనీ ఇన్‌స్టాలేషన్ ఛార్జీలు వసూలు చేయకపోయినా, కిట్ ధర ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. దీనిని సబ్సిడీ పథకం కింద అందించవచ్చు. అయితే, తుది ధర కోసం అధికారిక సమాచారం కోసం మనం వేచి ఉండాలి.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే ఆలోచన ఉండదు, "పొదుపు చేయగా మిగిలింది ఖర్చు" అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి "లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్" వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

## కలుషిత నీరు తాగి 50 గొర్రెల మృతి లబోదిబోమంటున్న దివ్యాంగ గొర్రెల కాపరి పూజారి కిష్టప్ప

- ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు
- అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా





**కళ్యాణదుర్గం,జూన్07.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం మండల పరిధిలోని మల్లికార్జునపల్లికి చెందిన.. పూజారి కిష్టప్ప దివ్యాంగుడు. జీవనోపాధి కోసం గొర్రెల పెంపకాన్ని నమ్ముకొని జీవిస్తున్నాడు. తన కుటుంబ బాధ్యతలతో పాటు అన్న పిల్లల యోగక్షేమాలను కూడా చూసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం రోజువారీ దినచర్యలో భాగంగా గొర్రెలను మేత కోసం సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లగా, అక్కడ ఉన్న నీటిని తాగిన అనంతరం ఒక్కసారిగా గొర్రెలు అస్వస్థతకు గురై వరుసగా మృతి చెందాయి. క్షణాల్లోనే సుమారు యాభై గొర్రెలు చనిపోవడంతో బాధితుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటనతో తనకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని, కుటుంబ పోషణకు ఆధారమైన గొర్రెలను కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని కిష్టప్ప కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఘటనపై ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి,విచారణ చేపట్టాలని బాధితుడు కోరుతున్నాడు.గొర్రెల మరణానికి గల అసలు కారణాలను నిర్ధారించి, తనకు తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశాడు.గ్రామస్తులు కూడా ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, పశుసంవర్ధక శాఖ ద్వారా సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషాదకర ఘటన చోటుచేసవిషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి భర్త గోళ్ళ రమేష్, మండల అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశు, పార్టీ సీనియర్ నాయకుడు పాపంపల్లి రామాంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పామిడిలో మనగుడి-మన బాధ్యత గా దేవాలయం పరిశుభ్రత



**పామిడి,జూన్07.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలో బెస్త వీధిలో ఉన్న మడికట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం సనాతన హైందవ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో మనగుడి- మనబాధ్యత అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఆలయపరిసరాలలో మట్టి తొలగింపు, చెత్త నిర్మూలన, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనివల్ల భక్తాల సంఖ్య దేవుని దర్శనార్థం పెరుగుతుందని, దేవాలయాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదికలో భాగస్వాములు కండి: మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్



**ధర్మవరం,జూన్07.అక్షర టైమ్స్:** శాస్త్రీయ సమాజా నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో భాగస్వామ్యం కావాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ గోడ పత్రికలను స్థానిక స్పందన హాస్పిటల్ లో జేవీవీ నాయకులు విడుదల చేసారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డాక్టర్ మట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 39 సంవత్సరాలుగా తెలుగు ప్రజలతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించాలని మానవత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తూ శాస్త్ర ప్రచారంతో ప్రజలను చైతన్యం చేస్తోందన్నారు. నేడు ధర్మా ధర్మముల మధ్య, సత్యా సత్యముల మధ్య ఘర్షణ జరుగుతున్నది అని, ఈ ఘర్షణలో బుద్ధి జీవులు ఏ పక్షం వహించాలో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు అని తెలిపారు. చివరకు జ్ఞానం అజ్ఞానాన్ని సత్యం అసత్యాన్ని తప్పక జయిస్తాయి అని, 100 సంవత్సరాల క్రితమే కందుకూరి వీరేశలింగం పంతులు అన్నాడన్నారు. ఈ పోరాటం ఈనాటికీ కొనసాగుతూనే ఉందన్నారు. జీవుల జన్యు నిర్మాణం గురించి వచ్చే రోగాల గురించి వాటి చికిత్స గురించి ఎంతో ముందుకు వెళ్ళాము కానీ ఇంకా మన సమాజంలో అశాస్త్రీయ భావజాలం రాజ్యమేలుతూనే ఉందన్నారు. దీనికి సైన్సు అందిస్తున్న ఫలితాలు సామాన్యుని వద్దకు చేరకపోవడమేనన్నారు. సైన్స్ అవగాహన పెంచడం ద్వారా సామాన్యులు సైన్స్ ఫలితాలను అందుకోవాలనే ఆలోచనలో నుంచి రాష్ట్రంలో జన విజ్ఞాన వేదిక ఏర్పడిందన్నారు. జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బషీర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసారెడ్డి, లోకేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజల్లో పనిచేస్తున్న అతి పెద్ద ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థగా జనవిజ్ఞాన వేదిక అందరి అభిమానాన్ని పొందగలిగిందన్నారు.అక్షరాస్యత ,సారా వ్యతిరేక ఉద్యమం, కూల్ డ్రింక్స్ వ్యతిరేక ప్రచారం ,ఆరోగ్య ప్రచారం ,పిల్లల్లో సృజనాత్మకత కోసం ప్రయత్నాలు, పర్యావరణం వంటి అంశాలతో పాటు పిల్లలకు సైన్సు పట్ల అభిరుచి పెంచేందుకు చెకుముకి పత్రికను నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోనియా,జేవీవీ పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు, కె .సురేష్, వేణుగోపాల్ రెడ్డి, హాజివలి, సత్య నిర్ధారణ, శేషు,వసంతపురం నరేంద్ర, ఎల్ఐసి నారాయణస్వామి పాల్గొన్నారు.

## జులై 11న నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- సెప్టెంబర్ 12న వివాహ పరిచయ వేదిక
- కరపత్రాలు ఆవిష్కరించిన నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు



**అనంతపురం,జూన్07.అక్షర టైమ్స్:** ఉమ్మడి అనంతపురం జిల్లా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య అధ్యక్షతన ఆదివారం స్థానిక జయమనెమ్మ కళ్యాణ మంటపంలో నిర్వహించారు. జయమనెమ్మ కళ్యాణ మంటపం వేదికగా జులై 11న పదవ తరగతి ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించాలని, అదేవిధంగా సెప్టెంబర్ 12న వివాహ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 480 మార్కులకు పైబడి, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు 520 మార్కులు పైబడి సాధించిన వారికి, ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 850 మార్కులు, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తులను 18-1-406 ఆర్టీసీ శ్రీనివాసులు వేణుగోపాల్ నగర్, పాతూరు అనంతపురం చిరునామా కు పంపించాలని, ఇతర వివరాలకు 94412 22874 సెల్ నంబర్లు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సీఎం సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బి.ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు, డి.వివేకానంద స్వామి, బీసీ వరదరాజులు, ఎం వెంకటేశులు, కె వెంకటేశులు, కరెంట్ రామాంజనేయులు, ఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.